సూర్య
నేటి దినపత్రిక
18
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 24 డిసెంబర్ 2024 : పేజీలు 8

# బద్వేల్ పట్టణానికి తలమానికంగాశ్రీకృష్ణ మందిరం అభివృద్ధి చేస్తా ..!

### నూతన ఆలయ అధ్యక్షుడు సింగరయ్య యాదవ్..!



వార్త 5లో

# బోరెడ్డిగారిపల్లిలో వ్యక్తి దారుణ హత్య

### పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన నిందితుడు





గాలివీడు, మేజర్ న్యూస్ మండలంలోని బోరెడ్డిగారిపల్లి సమీపంలో మల్లెల వెంకటరమణఉరఫ్ సత్తన్న(28) అనే వ్యక్తిని అతి కిరాతకంగా హతమార్చారు.ఆవేశంలో ఈ హత్య తానే చేశానంటూ నిందితుడు రామణారెడ్డి పోలీస్ స్టేషన్లో లొంగిపయినట్లు పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే పోలీసుల కథనం మేరకు ఆదివారం బోరెడ్డిగారిపల్లిలో పెద్ద ఖర్మ సందర్భంగా కథ చెప్పడానికి వెళ్లిన నక్కల వాండ్లపల్లె బృందంలో అదే గ్రామానికి చెందిన నిందితుడు రామణారెడ్డి ఒక పాత్ర పోషించగా నూలివీడు గ్రామం కొత్త బండివాండ్ల పల్లెకు చెందిన మృతుడు వెంకటరమణ ఉరఫ్ సత్తన్న బఫున్‌గా మరో పాత్ర పోషించారు. నాటకంలో వారిరువురి మధ్య పాత్రల పరంగా చిన్న వాగ్వివాదం చోటుచేసుకోగా స్థానికులు సర్ది చెప్పారు. అయితే ప్రధాన రహదారిపై బస్ షెల్టర్ వద్దకు రాగానే వారిరువురి మధ్య వాగ్వివాదం హెచ్చుమీరి ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.దీంతో కోపోద్రిక్తుడైన రామణారెండ్డి అతి కిరాతకంగా వెంకటరమణను ఉరఫ్ సత్తన్న బండరాళ్లతో కొట్టి హతమార్చి సమీపం లోని మంగలపల్లి గుట్టలో పడవేశాడు.ఉదయం బోరెడ్డిగారిపల్లి బస్ స్టాప్ వద్దకు వచ్చిన ప్రయాణికులు రోడ్డుపై ఉన్న రక్తపు మరకలను చూసి భయభ్రాంతులకు గురై పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఈ విషయం కాస్తా మండలమంతా చర్చనీయాంశంగా మారింది.దిక్కుతోచని స్థితిలో నిందితుడు రామణారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తానే హత్య చేసినట్లుగా ఒప్పుకుని పోలీసులకు లొంగిపోయాడు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతుడు సోదరుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# యుద్ధ నివారణకు శాంతియుత పోరాటం చేయాలి : మండిపల్లి







రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : మన దేశం శాంతియుత దేశమని యుద్ధ నివారణకు ప్రతి ఒక్కరూ కుల మతాలకతీ తంగా శాంతియుత పోరాటం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాల గౌడ్ నందు సేవ్ ఎర్త్ నోవార్ (యుద్ధం వద్దు శాంతి ముద్దు) అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని మన దేశం శాంతి శ్యామరష్యానికి నిలయం లాంటిదని ప్రతి ఒక్కరూ ఎలాంటి విపత్తు జరిగిన శాంతియుత వాతావరణంలో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. 1947 సంవత్సరంలో మహాత్మాగాంధీ హయాం నుంచి మనం శాంతియుత మార్గంలో నడుచుకోవడం జరుగు తుందన్నారు. ఎన్నో దేశాలలో యుద్ధాలు జరిగి ప్రాణ ఆస్తి నష్టాలు జరిగినప్పటికీ మన దేశంలో ఎటువంటి విపత్తులు జరగకుండా శాంతియుత మార్గంలో నడవడం జరుగుతుందన్నారు. ఇతర దేశాలు మన దేశానికి దండయాత్ర చేసేందుకు వచ్చినప్పటికీ శాంతియుత మార్గంలోనే వాటిని ఎదుర్కోవడం జరుగుతోందన్నారు. మనదేశంలో ఎటు వంటి యుద్ధాలు జరగకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని రాయచోటి ప్రాంతం నుంచి సేవ్ ఎర్త్ నోవార్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అన్ని జిల్లాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచానికి శాంతి సందేశాన్ని పంపిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే క్రమశిక్షణ మార్గంలో నడిచి మంచి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు.4లో

# కడప కార్పొరేషన్ సమావేశం రసా...బసా

### అరుపులు...కేకలు..వాగ్వివాదం..తోపులాట - అజెండా చర్చించాలి వైసిపి కార్పొరేట్లు
### టీడీపీ కార్పోరేటర్ల నిరసన - సమావేశం వాయిదా వేసిన మేయర్ సురేష్‌బాబు

కడప, మేజర్‌న్యూస్: కడప కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం నగర మేయర్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే సమావేశంలో టీడీపీ, వైసీపీ కార్పొరేటర్లు వరస్పరం అరుపులు...కేకలతో ప్రారంభమైంది. సర్వసభ్య సమావేశాల కాపీల చించివేతతో పాటు, కేకలు.. వాగ్వివాదం..తోపులాట..మైకు లాక్కోవడం..పోడి యం వద్ద బైటాయింపు, నినాదాలతో సర్వసభ్య సమావేశం రచ్చరచ్చగా సాగింది. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డికి మేయర్ పక్కన కుర్చీ వేయకపోవడంతో నవంబర్ 7న జరిగిన వాయిదా పడిన విషయం విధధితే మహిళలంటే చిన్నచూపా అంటూ నిలదీసిన టీడీపి నగరపాలక సర్వసభ్య సమావేశంలో తీవ్ర గందరగోళం మధ్య సమావేశం రద్దయిన విషయం విధితమే. ఆ సమావేశానికి కొనసాగింపుగా ఈరోజు మేయర్ సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సమావేశం ప్రారంభం కాగానే వచ్చిన ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ మహిళలంటే చిన్న చూపా..మహిళలను గౌరవించే విధానం ఇదా..కుర్చునేందుకు కుర్చీ కూడా వేయరా అంటూ మేయర్‌ను నిలదీసింది. ఇక్కడ కుర్చీ మీరు లాగేసినా ప్రజలు తనకు కుర్చీ ఇచ్చారన్నారు. సమావేశమంతా నిల్చొని మాట్లాడే శక్తి తనకుందన్నారు. మేయర్‌కు ఈ సలహా అజెండా చదువుతుండగా అడ్డుకోడానికి ప్రయత్నించిన టీడీపీ కార్పోరేటరు. టీడీపీ కార్పోరేటర్లు ప్రతిగా నినాదాలు చేస్తూనే ఉన్నారు. దీంతో సూర్య నారాయణరాస్త మాట్లాడుతూ మేయర్‌కు, కార్పొరేటర్ల కుర్చీలు తీసివేస్తోరమో 2లో



# రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలి

### వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి : శారదా విజయలక్ష్మి

చింతకొమ్మదిన్నె , మేజర్ న్యూస్: రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరారు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్ శారద విజయలక్ష్మి, సోమవారం నాడు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకురును సందర్శించారు,సందర్శనలో భాగంగా కె.వి,కె యొక్క సాంకేతిక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి వాటి పురోగతిపై చర్చించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని,మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ పంటలే కాకుండా వాటి అనుబంధానంగాలైన ఉద్యాన, పాడి పరిశ్రమ,కోళ్ల పెంపకం, మేకలు,గొర్రెలు పెంపకం పై దృష్టి సారించి పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేసి అధిక లాభాలు పొందాలని ఆకాంక్షించారు,అనంతరం మరో శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంతీయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సుమతి మాట్లాడుతూ కెవికె నుండి ఎక్కువమంది వ్యాపార ఔత్సహికులను తయారు చేయాలని ఆమె సూచించారు, అలాగే కె.వికె నమున క్షేత్రంలోని వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని, పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని, కోళ్లు,గొర్రెల, మేకల పెంపక కేంద్రాన్ని ఉద్యాన పంటల ప్రదర్శన కేంద్రాన్ని, మరియు చిరుధాన్యాల విలువ జోడింపు కేంద్రాన్ని, యంత్ర పరికరాలను సందర్శించి పలు సలహాలు,సూచనలు అందజేశారు, ఈ కార్యక్రమంలో కెవికె సమన్వయకర్త డాక్టర్ వీరయ్య, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్తలు మహేష్ బాబు,ప్రశాంతి,సురేష్ కుమార్ రెడ్డి,మానస తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలు




కలసపాడు, మేజర్న్యూస్ : శ్రమ కృషి పట్టుదల తో దేన్నైనా సాధించ వచ్చు. మనిషి జీవితంలో శ్రమ కృషి పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చుని పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలం లోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను, పాఠశాల చైర్మన్ అయిన చిత్తా బాల్రెడ్డి. 75 వ సంవత్సర డైమండ్ జూబ్లీ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అలుపెరుగని కృషివలుడు, మా తండ్రి. ఆయన పట్టుదల, కృషితో, నేడు కలసపాడు మండలంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మించగలిగామని తెలిపారు. అలాగే మేము సైతం అంటూ కలసపాడు అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వ్యక్తి, మా నాన్నగారు అని అన్నారు . ఆయన జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు చక్కటి విందును ఏర్పాటు చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు క్రీస్తు పుట్టుక నాటకాన్ని ప్రదర్శించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో డైమండ్ జూబ్లీ వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెస్ ప్రపంచంలో రికార్డు సాధించిన దేవన్షకు శుభాకాంక్షలు

### టిడిపి నేత ఎస్ పి.గంగిరెడ్డి



పెండ్లిమర్రి, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి మనవడు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు గారి పుత్రుడు నారా దేవాన్ష్, ప్రపంచ చదరంగం పోటీల్లో 175 పజిల్స్ 53 34 సమస్యలపై ఘనవిజయం సాధించి ప్రథమంగా నిలిచినందున ఇటువంటి బాలుడికి ప్రపంచ రికార్డులు ఎన్నో సృష్టించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిన్న వయసులో ప్రపంచ రికార్డు సృష్టించడం అభినందించడ మైనది తెలియజేశారు. నారా కుటుంబంలో పులి కడుపున బెబ్బులి పుట్టిందని పసి తనములోనే రికార్డును బద్దలు కొట్టి ప్రపంచ స్థాయిలోనే రికార్డ్ సాధించడం మన రాష్ట్రానికే గర్వకారణం అన్నారు.

# రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తాం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



రాజుపాళెం,మేజర్న్యూస్ : రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తామని ప్రొద్దుటూరుఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. సోమవారం అర్కటవేముల గ్రామంలోని గ్రామ సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు రైతులు అందించిన ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు అలసత్వం వహించకుండా పరిష్కారం మార్గం చూపాలన్నారు కొన్ని భూ సమస్యలపై ఆర్డిఓ జాయింట్ కలెక్టర్తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు వేంపల్లె-చాగలమర్రి రెండు వరుసల రహదారికి భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు రహదారి ఏర్పాటు చేస్తున్న గ్రామాల రైతులకు ఏ మేరకు నష్టపరిహార అందించే దానిపై తహశిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశిల్దార్ మనోహర్ రెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు విజయ భాస్కర్ ఆర్ ఐ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి గ్రామ రెవెన్యూ అధికారులు మహమ్మద్ రఫీ అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి సత్యనారాయణరెడ్డి వెంకటసుబ్బన్న గడ్డం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముద్దనూరులో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు



ముద్దనూరు, మేజర్న్యూస్: ముద్దనూరు గ్రామ సచివాలయంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ముద్దనూరు ఎంపీడీవో అలవలపాటి ముకుందా రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా సాంకేతిక కారణాల వల్ల పనిచేయకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురైన విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వారి అనుమతితో ప్రస్తుతం శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ముద్దనూరు సచివాలయంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# రసా...బసా

(మొదటి పేజీ తరువాయి)

అన్న భయం పట్టుకుందో తెలియదుగానీ కుర్చీలాట మొదలెట్టారని మేయర్ సురేష్బాబు గంటపాటు సమావేశాన్ని వాయిదా వేశారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం. ఏర్పడింది. అజెండా చదివేందుకు ప్రయత్నించగా కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈదశలో టీడీపీ కార్పోరేటర్లను సభ నుంచి సస్పెండ్ చేస్తున్నామని మేయర్ పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పోలీసులను నెట్టుకొని ప్రాంగణంలోనికి రావడం విశేషం. ప్రజా సమస్యలపై చర్చించాలని మేయర్ పోడియం వద్ద నిరసన తెలిపిన వైసీపీ కార్పోరేటర్లు. అనంతరం సభను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన మేయర్ సురేష్ బాబు. అనంతరం వైసిపి కార్పొరేటర్లు మాట్లాడుతూ వైసిపి నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లు వైసిపికి రాజీనామా చేసి టీడీపీలో చేరాలని ప్రశ్నించారు. కార్పొరేటర్లుగా గెలుపుకు వారికి సహాయ సహకారాలు అందించామన్నారు. ఇప్పుడు ఉన్నపలంగా టిడిపిలో చేరడంపై తప్పు పట్టారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు గర్హనీయం

### కేంద్ర మంత్రి వర్గం నుండి అమిత్ షా ను తొలగించాలి... డాక్టర్ తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత మేధావి సంఘ సంస్కర్త పై కేంద్ర హోంశాఖ అమిత్ షా రాజ్య సభలో లో చేసిన వ్యాఖ్యలు గర్హనీయం అని రాజ్య సభ మాజీ సభ్యులు ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిది తులసి రెడ్డి అన్నారు.వేంపల్లి లో నిర్వహించిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని ,ప్రజాస్వామ్యం,లౌకికవాదం,సౌమ్యవధం, గణతంత్ర రాజ్యం అనే నాలుగు స్థంభాల మిద స్వేచ్ఛ,న్యాయం,సమానత్వం, సౌభ్రాంతత్వం అనే నాలుగు దులాల మిద భారత రాజ్యాంగ సౌధం నిర్మించబడినది అని వివరించారు.నరేంద్ర మోడీ పాలనలో సౌధం యొక్క స్థంబాలు, దూలాలు బీటలు వారుతున్నాయి అని దేశానికే ప్రమాధమన్నారు.అంబేద్కర్ ను తక్కువ చేసి అమిత్ షా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు.అమిత్ షా ను మంత్రి వర్గం నుండి వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుబ్రమణ్యం,రామకృష్ణ,బాబు,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు,వేమారాజ, వేమయ్య, రమణ, బద్రి, వెంకటేష్, మాస్, వినయ్,రవి మధార్లు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ

### మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : డిసెంబర్ నెల 11.వ తేదీ నుండి 22.వ తేదీ వరకు గ్రామాలలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన సామాజిక తనిఖీలలో భాగంగా గుర్తించిన పలు అంశాలపై ప్రజాప్రతినిధులతో 27. 12. 2024. తేదీ ఉదయం 10 గంటలకు పెండ్లిమర్రి మండల పరిషత్ సభా భవనంలో ప్రజా వేదిక సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని, ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు తప్పక హాజరు కావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి. జగన్ మోహన్ రెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు.

# పిల్లల్లో ఆసక్తి పెంచేందుకు ప్రదర్శనలు



వేంపల్లె మేజర్ న్యూస్: గణిత శాస్త్రం లో ఆసక్తి పెంచేందుకు చిన్నపిల్లల్లో ప్రదర్శనలు చేయిస్తున్నట్లు వేంపల్లి శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ గణితంతో సంబంధమైన అనేక మోడళ్ళు ప్రాజెక్టులు ప్రదర్శించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ గణితం ద్వారా ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకోవచ్చో తెలియజేసి దానికి అనుగుణంగా విద్యార్థులు తమ భవిష్యత్తును ఎలా నిర్మించు కోవచ్చో నని తెలిపారు.శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్రను గణిత శాస్త్ర ప్రాధాన్యాన్ని గురించి వివరించారు. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను పాఠశాల కరెస్పాండెంట్ తో పాటు మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య రెడ్డి, చేతన్రెడ్డిలు సందర్శించి ప్రాజెక్టులను గురించి వివిధ ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.

# రెడ్డిపల్లి గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఏర్పాటు చేయాలి



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఎక్స్ప్రెస్ బస్సులకు స్టాపింగ్ కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు రాజంపేట డిపో మేనేజర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామం నుంచి తిరుపతి, కడప నగరా లకు ప్రయాణించే ఎక్స్‌ప్రెస్ బస్సులు మా గ్రామం వద్ద ఆగడం లేదు. అందువల్ల, మా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి కూలీలు తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అందువల్ల, మా గ్రామ ప్రజల తరఫున రెడ్డిపల్లి గ్రామంలో తిరుపతికి కడపకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఏర్పాటు చేయవలసిందిగా దయచేసి ఆదేశాలు జారీ చేయగలరనీ కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, కోడూరు అసెంబ్లీ ఇంచార్జ్ గడ్డం చంగల్ రాజు, కంభం శ్రీనివాసులు, మల్లికార్జున, మనోహర్ రెడ్డి మరియుబిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



పుల్లంపేట, మేజర్ న్యూస్ 4 లక్షల 16 వేల 250 రూపాయలు సీఎం సహాయనిది చెక్కును బాధితున్ని నివాసం వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్ , టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేకంగా వ్యవస్థను ఏర్పరిచి పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుస్తున్నాం అని, అందులో భాగంగానే పుల్లంపేట మండలం సీతారాంపేట గ్రామ వాస్తవ్యులు భీమిశెట్టి బలరామయ్య కి 4,16,250 రూపాయలు వారి నివాసం వద్దకే వెళ్లి సీఎం సహాయ నీది చెక్కును పంపిణీ చేశామని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ , మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ ముక్కారూపానంద రెడ్డి సతీమణి నియోజకవర్గం టీడీపీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు దొంతు శివయ్య గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే ధ్యేయంగా పనిచేయండి

## కె వి కె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల

కలికిరి మేజర్ న్యూస్ : రైతుల అభివృద్దే లక్ష్యంగా విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల సూచించారు.కెవికె కలికిరి ఆధ్వర్యంలో మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సుకు ముఖ్య అతిథిగా కెవికే కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల పాల్గొన్నారు. మహానంది వ్యవసాయ కళాశాల నందు నాలుగవ సంవత్సరం వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి ఆధ్వర్యంలో మూడు నెలల శిక్షణా కార్యక్రమానికి గాను కలికిరి, పీలేరు మండలాలలోని బాలంవారిపల్లి, నగిరిపల్లి, మర్రికుంటపల్లెల్లో అక్టోబర్ నుంచి మూడు నెలల పాటు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై అవగాహన పొందారు. ఇందులో భాగంగా సోమవారం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు బాలంవారిపల్లిలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కెవికె కోఆర్డినేటర్ మంజుల మాట్లాడుతూ వ్యవసాయ ఆధునిక పద్ధతులైన డ్రోన్ వినియోగం, జీవ శిలీంద్రనాశినిలను వాడకం మొదలగు వాటిని ముందుకు తీసుకువెళ్లాలని, వ్యవసాయాన్ని కూడా పరిశ్రమ లాగా చేపట్టి అధిక దిగుబడులను చేపట్టాలని సూచించారు. పీలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు వై. వి. రమణ రావు మాట్లాడుతూ సమీకృత వ్యవసాయం గురించి, ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి, వ్యవసాయంలో ఆధునిక



పోకడల గురించి విశదీకరించారు. విద్యార్థులకు వారి ఉన్నతిని ఉద్దేశించి సూచనలు ఇచ్చారు. సోమశేఖర్ బాబు, శాస్త్రవేత్త, సేద్య విభాగం అన్నమయ్య జిల్లాలో ముఖ్యంగా పండిస్తున్న వేరుశనగ, వరి, అపరాల్లోని మేలైన వంగడాలను, మట్టి నమూనా పరీక్షల యొక్క ఆవశ్యకతను తెలిపారు. విద్యార్థు లకు క్షేత్రస్థాయిలో తగిన సూచనలతో పాటు తోడ్పాటును అందించినట్టు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని మార్గదర్శకులుగా వ్యవహరించిన శాస్త్ర వేత్తలకు, రైతులకు వందనాలు అర్పించారు. చివరగా నూతన వంగడాలను పండించడానికి ఆసక్తి గల రైతుల జాబితాను తీసుకుంటూ, చిక్కుడు, అనప, సొర, బీర, బీన్స్, బెండ మొదలగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలోని పాత బస్టాండ్ శివాలయం కుడలి నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే యాజకులకు చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరసింహరాజు జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని చలికాలంలో ఉండడానికి చోటు లేకుండా రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ తదితర ప్రాంతాల్లో ఉన్నటువంటి యాచకులు కోసం దుప్పట్లో పంపిణీ చేయడం వారికి ఎంతో ఉపయోగపడుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పిడికిటి సంతోష్ క్లబ్ జోన్ చైర్మన్ వై సుబ్రహ్మణ్యం రాజు మాజీ రీజన్ చైర్మన్ షేక్ అబ్దుల్లా మాజీ జాన్ చైర్మన్ నాసారుద్దీన్ లైన్స్ క్లబ్ సీనియర్ నాయకులు మలిశెట్టి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

## పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అన్నదాతలైన రైతులను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రైతు సోదరులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు. రైతు సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుంది. దుక్కి దున్నిన నాటి నుండి పంటను అమ్మి డబ్బు చేతికొచ్చే వరకు రైతుకు ప్రభుత్వం అండగా నిలవాలి. దేశానికి రైతు వెన్నుముక. రైతు లేనిదే ఈరోజు మనిషి లేడు. నిరంతర శ్రమజీవులైన అన్నదాతలందరికి జాతీయ రైతు దినోత్సవం శుభాభినందనలు. వ్యవసాయంలోనే సాయం ఉన్నది అగ్రికల్చర్ లోనే కల్చర్ ఉన్నది కావున దేశానికి అన్నం పెట్టే రైతును ప్రభుత్వం ఎప్పుడు ఆదుకోవాలని వారన్నారు . అనంతరం రాజంపేటకు సంబంధించిన రైతులు జనార్దన్ రాజుచిన్నయ్య హెూలీ వెంకటసుబ్బయ్య రైతులను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి ఓబీసీమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.పాపయ్య బిజెపి పార్లమెంట్ నాయకులు నగేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు నవీన్ కుమార్ బిజెపి పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యానికి నిలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనులు నిమిత్తం వస్తున్నా ప్రజలకి సరైన వసతులు అక్కడ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా కోడూరు పెనగలూరు మండలాల సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సబ్ రిజిస్టర్ కార్యాలయ అనుబం ధంగా స్టాంపులు పంపిణీ చేసే వెండర్లు కార్యాలయ ఉన్నంతవరకు అందుబాటు లో ఉంటే ప్రజలకు ఇబ్బందికరంగా ఉండదు వారు ఖచ్చితమైన టైమును పాటించడం లేదని అందువల్ల ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు కార్యాలయంలో పని నిమిత్తం వచ్చేటటువంటి వ్యక్తులకు సరైన మరుగు దొడ్ల సౌకర్యం లేక తీవ్రఆ సౌకర్యంగా ఉందని తక్షణమే ప్రభుత్వం స్పందించి మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు చిట్వేలి మండలంలో స్వచ్ఛంద సంస్థలు దాతలు సమాజ సేవకులు అయినా అక్కడ సౌకర్యాల కల్పనలో చొరవ చూపిస్తే ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా సౌకర్యవంతంగా ఉంటుందని తక్షణమే ఆ దిశగా ఆలోచన చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డ్రైనేజ్ కాలవ మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలి



పీలేరు మేజర్ న్యూస్ స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మాషా అల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు చాను మరియు కార్యదర్శి మహబూబ్ భాష సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్, మాషా అల్లా ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించారు. పీలేరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మాషా అల్లా ఆటో స్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభమైనప్పటి నుండి పీలేరు పట్టణానికి ప్రయాణికులను చేరవేసే ప్రధాన ఆటో స్టాండ్‌గా ఉంది. ఈ ఆటో స్టాండ్ ద్వారా అనేక ఆటో డ్రైవర్లు తమ కుటుం బాలను పోషించుకుంటూ ఉపాధి పొందుతున్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలను అందించడంలో ఆటో స్టాండ్ కీలక పాత్ర పోషిస్తోంది.ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రయాణికులు రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గంలో డ్రైనేజ్ కాలువ మరమ్మత్తులు అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రయాణికులు ఇతర మార్గాల ద్వారా బయటికి వెళుతున్నారు. ఆటో డ్రైవర్లకు బాడుగ దొరకడం లేదు. పంచాయతీ కార్యదర్శి గురు మెహన్ స్పందించి డ్రైనేజ్ కాలువ మరమ్మత్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఈ సమస్యకు అధికారులు త్వరగా స్పందిస్తే, పీలేరు పట్టణ ప్రజల ప్రయాణ సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, ఆటో డ్రైవర్ల జీవనోపాధి మెరుగవుతుంది అన్నారు.

# ప్రపంచం మెచ్చిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు గణిత శాస్త్ర విభాగం వారు ఆదర్శనీయుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు మరువలేనివన్నారు.గణితశాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన ఆయన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు.అత్యంత చిన్నవయసులోనే గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ గణిత మేధావి (మాథ్స్ జీనియస్)గా చరిత్రలో నిలిచిపోయారన్నారు.ఆయన జీవితం ఆధారంగా (ద మ్యాన్ హూ నో ఇన్ఫినిటీ) పేరుతో సినిమా కూడా వచ్చిందన్నారు.విద్యార్థులు గణితశాస్త్రంపై పట్టు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లె లోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో భూ సమస్యలు ఎక్కువగా జరిగాయని భూ సమస్య ల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి సమ స్యల పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భూసమస్యలపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధి తుల సమస్యలను మంత్రి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారు లకు ఎండాసు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఉపశమనం



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరు పేద కుటుంబాలకు ఎంతో ఊరట కలిగిస్తుందని సోమవారం ఒంటిమిట్ట మండలం నర్వకాటి పల్లె పంచాయతీ ఆ గ్రామంలోనీ సహాయ నిధిని దరఖాస్తు చేసుకున్న జంధ్యం. కృష్ణవేణి అనే బాధితురాలికి తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జ్ సుగవాస. బాలసుబ్రమణ్యం చెక్కును అందిస్తూ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించడం కోసం ఆ గ్రామానికి రావడం జరిగింది. స్థానిక నాయకులు ఆయనకు ఆహ్వానం పలికారు. కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లి పంచా యతీ నరవకాటపల్లి గ్రామానికి చెందిన జంధ్యం. కృష్ణ వేణి అనే బాధితురాలు ముఖ్యమంత్రి సహాయ నిధి నిమిత్తం గత కొద్ది కాలంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ మేరకు బాధితురాలికి 30,028 రూపాయల సహాయ నిధిని ప్రభుత్వం కేటాయించింది. సహాయ నిధి చెక్కును రాజంపేట ఇన్చార్జ్ సుగవాసి. బాల సుబ్ర మణ్యం బాధితురాలికి స్వయంగా అందించాడు. గత ప్రభుత్వంలో ముఖ్య మంత్రి సహాయ నిధికి బాధితులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఏ ఒక్కరికైనను న్యాయం జరగలేదని ఎవరికి సహాయనిది అందించలేదని అవకత వకల ప్రభుత్వంగా రాష్ట్ర ప్రజల్లో చెడ్డ పేరు సంపాదించుకుందని, ప్రస్తుతం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హత కలిగిన బాధితులు ఎవరైనా సరే ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే తక్షణమే న్యాయం జరుగుతుందని పేదప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు శ్రమిస్తున్నాడని తెలుగుదేశం హయాంలో రాష్ట్ర ప్రజలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారన్నాడు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎవరైనా సరే సీఎం సహాయ నిధికి దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డాల్ ఫిన్ డేల్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



రైల్వే కోడూరు(రూరల్) మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని డాల్ ఫిన్ డేల్ పాఠశాల అధినేతలు పంజం సుకుమార్ రెడ్డి, పంజం సృజని ఆధ్వర్యంలో సోమవారం ముందస్తుక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. దేవ దూతలు, బాలయేసు, చిన్నారులచే రకరకాల వేషధారణతో చక్కటి కళా రూపాన్ని రక్తి కట్టించారు. చిన్నారులు వేసిన ఈ నాటక ప్రదర్శన చూపరు లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సుకుమార్‌రెడ్డి మాట్లా డుతూ తమ పాఠశాలలో ప్రతి పండుగను వైభవోపేతంగా చిన్నారుల చేత నాటకాల రూపం లో వేయించడం ప్రతి సంవత్సరం జరుగుతున్నదని ఆయన తెలిపారు తెలి పారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రిస్మస్ పండుగను చిన్నారుల చేత వేయించడం ఎంతో సంతోషంగా ఉన్నదని ఆయన అన్నారు. కార్యక్రమం లో హెడ్ మాస్టర్‌బాలకుమార్ చెంగయ్య, ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# సాయినాథ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

### మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు పి.హరివేంద్ర



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జి పోతుల సాయినాథ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించు కుం దాం అని మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎటిగడ్డపల్లి పల్లపు హరి వేంద్ర పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని జనసేన, టిడిపి, బీజేపీ నాయకులు అభిమానులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు అన్నదానం కార్య ములు ఉంటాయి అని జనసేన ఉపఅధ్యక్షుడు బండి మురళీకృష్ణ తెలిపారు.

# నందలూరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెయ్యండి

### జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి

నందలూరు మేజర్ న్యూస్: కడప పర్యటనకు మొదటి సారి విచ్చేసిన పర్యాటక,సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ మరియు నీటిపారుదల శాఖ మంత్రులను మర్యాద పూర్వకంగా రాజంపేట నియోజక వర్గ నాయకుడు కొట్టే శ్రీహరి కలిశారు. ఈ సందర్భంగా కొట్టే శ్రీహరి మాట్లాడుతూ నందలూరు మండల కేంద్రానికి కూతవేటు దూరం లో ముక్తి కనుమపై కీ.శ. 3శతాబ్దపు కాలం నాటి బౌద్ద రామలు వున్నాయి. ఇవి నందలూరులో బౌద్ద మతస్తులు జీవించారు అనే దానికి సజీవ సాక్ష్యం , ఈ బౌద్ద రామల రాయలసీమలోనే మొదటి బౌద్ద రామలు ఎంతో ఘన చరిత్ర వున్న ఈ బౌద్ధ రామలు గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమై పోయాయి . వీటిని అభివృద్ధి చేసి ఈ ప్రాంతం ను పర్యటకం గా అభివృద్ధి చెయ్యాలని మంత్రిని



కోరడం జరిగిందని అన్నారు. దీనికి పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందిం చి త్వరలో అన్ని రాష్టంలో వున్న బౌద్దరామలను పునరుద్ధరిస్తా మని ఖచ్చితంగా నందలూరు బౌద్ధారామా లను పునరుద్ధరిస్తా మని తెలియ జేశారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో అన్నమయ్య ప్రాజెక్టు స్థానంలో ప్రత్యామ్నాయ ప్రాజెక్టు తీసుకోరావాలి అని , వర్షాలకు వచ్చిన నీరు వృదాగా సముద్రం లోకి వెలుతుంది. ఇక్కడ రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ప్రస్తుతం చెక్ డ్యాంలు అయిన నిర్మించి నీటిని నిలువ చెయ్యమని కోరామని ఆయన అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు మా దృష్టిలో వుంది అలోచిస్తున్నాం అనీ, చెక్ డ్యాం గురించి ఒకసారి ఇక్కడ పరిస్థితులు పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజక వర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య సిబిఎస్‌సి పాఠశాలలో కిసాన్ దివస్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం మాసాపేట లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ ఆవరణలో కిసాన్ దివస్‌ను కడప డివిజన్ ఎ.జీ.ఎం రమణయ్య ఆదేశాలతో వేడుకగా జరుపు కున్నారు ఈ సందర్భంగా ఆయన రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రైతుల జీవితాలను మెరుగుపరిచేందుకు అనేక ఆధునిక వ్యవసాయ విధానా లను ప్రవేశపెట్టిన రైతు నాయకుడు భారత 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజును ఆయన సేవలకు గుర్తింపుగా కిసాన్ దివస్ జరుపుకుంటారని ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా గుర్తు చేశా రు. కార్యక్రమంలో రాష్ట్ర రైతుసంఘం కార్యవర్గ సభ్యుడు మరియు జిల్లా ప్రధా న కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ రైతుదినోత్సవాన్ని జరుపుకోవాలని ఆదేశించిన శ్రీ చైతన్య యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమలోప్రతి విద్యార్థి కుటుంబము రైతుకుటుంబమే మనం తింటున్న ప్రతి ధాన్యపు గింజ వెనుక రైతు కష్టమేనన్నారు. మరో సీనియర్ రైతు సుబ్బ రాయుడు మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక లాంటివాడని, భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమన్నారు. ఈ విషయం ప్రతి విద్యార్థి గమనించి రైతు కుటుంబాలను గౌరవించాలని అన్నారు.యువ రైతు డి.సుధాకర్ మాట్లాడుతూ రైతుగా గర్విస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళాభారతి వైస్ ప్రిన్సిపాల్ జీవానందం డీన్.శివప్రసాద్,ఇన్చార్జి నర్సింహులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

### - ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడిని ఆసుపత్రికి తరలింపు

మదనపల్లె,మేజర్ న్యూస్ : శాసనసభ్యులు షాజహాన్ బాషా మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు.సోమవారం బైపాస్ రోడ్డులో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఓ వృద్ధుడు ట్రక్కుబండి తగలడంతో కిందపడిపోయాడు. అదేసమయంలో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే వెంటనే కారు దిగి ఆ వృద్ధుడికి స్వయంగా సాయం చేసి ఆటోలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. అదేవిధంగా అక్కడ వైద్యులకి ఫోన్ చేసి సదరు వృద్ధుడికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.

# యుద్ధ నివారణకు శాంతియుత పోరాటం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)




యుద్దల వల్ల జరిగే అనర్ధాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని శాంతియుత మార్గంలో నడిచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరూ కుల మతాలక తీతంగా శాంతియుత పోరాటం చేయడం వల్ల ఎటువంటి సంఘటనలు జరగకుండా నివారించవచ్చునన్నారు.రాయచోటి పట్టణంలో సేవ్ ఎర్త్ నో వార్ అనే కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అన్నమయ్య నూతన జిల్లాలో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ఎస్ఎన్ కాలనీ శివాలయం వరకు విద్యార్థిని విద్యార్థులచే యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదాలతో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థుల విద్యార్థులు, లైన్స్ క్లబ్ సభ్యులు పట్టణపుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల ప్రాజెక్టు బ్రహ్మ సాగర్ క్రింద ముప్పునకు గురైన నిర్వాసితులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

### ఆర్డిఓకు వినతిపత్రం



గోపవరం మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలో నివాసాలు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి బద్వేల్ ఆర్డీవో కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏపీ దళిత చైతన్య ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య ఆర్డీవోకు వివరించి చెప్పడం జరిగింది బద్వేల్ పట్టణము నందు సోమశిల ప్రాజెక్టు కింద మరియు బ్రహ్మ సాగర్ క్రింద ముంపునకు గురైన అనేకమంది నిర్వాసితులు బద్వేలు పట్టణ కేంద్రంగా డీకేటి స్థలాలు కొనుగోలు చేసి వారి స్థాయికి తగ్గట్టు ఇల్లు నిర్మాణం చేసుకొని కాపురాలు ఉన్నారు కాపురాలు ఉన్న వ్యక్తులు విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకోగా విద్యుత్తు ఎడి గారు ఎన్వోసీ లేనిదే విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి వీలు కాదు అని చెప్పి అనేకమంది పేదలను కనెక్షన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు అందువల్ల తక్షణమే ఆర్డీవో గారు కలగజేసుకొని నివాసాలు ఉన్న ప్రతి కుటుంబాలు గురించి క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వం నిబంధన ప్రకారం విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు రమణ మునయ్య తదితరులు పాల్గొన్నారు

## చాపాడు పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి ఆకస్మిక తనిఖీ



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని పలురకాల కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇదే క్రమంలో పూర్తయిన కేసులు, పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది, పనితీరు నిర్వహణపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సీఐ శివశంకరయ్య, ఎస్సై చిన్న పెద్దయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## రైతు దేశానికి వెన్నుముక లాంటి వాడు

### కరస్పాండెంట్ రామకృష్ణ



పోరుమామిళ్ల, మేజర్స్‌న్యూస్ : పోరుమామిళ్ల మైదుకూరు రోడ్డు నందు గల శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రైతుల వేషాలలో రైతులు పడే కష్టం, వాళ్లు దేశం కోసం చేసే సేవ గురించి విద్యార్థులు లఘు నాటిక ద్వారా దృశ్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.వి. రామకృష్ణ మాట్లాడుతూ రైతు అనే వాడు దేశానికి వెన్నుముక లాంటివాడని అలాంటి రైతు గురించి విద్యార్థి దశ నుంచి పిల్లలందరూ రైతు యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవాలని, అందుకోసమే తమ పాఠశాలలో వివిధ కార్యక్రమాల ద్వారా రైతుల గొప్పతనం గురించి తెలియజేయడం జరుగుతుంది. అందులో భాగంగానే పిల్లలను పొలం దగ్గరికి తీసుకెళ్లి రైతులు అనేవాళ్లు ఎటువంటి పంటలు పండిస్తారు, ఎటువంటి కష్టాన్ని అనుభవిస్తారు వాటిని విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా ప్రతి సంవత్సరం చూపిస్తూ వాళ్ళల్లో ప్రేరణ కలగ చేస్తున్నామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కేశవ రాయుడు గారు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ పట్టణానికి తలమానికంగాశ్రీకృష్ణ మందిరం అభివృద్ధి చేస్తా ..!

### నూతన ఆలయ అధ్యక్షుడు సింగరయ్య యాదవ్..!


బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లోని శ్రీకృష్ణ మందిరంని బద్వేల్ పట్టణానికి తలమానికంగా ఉండేలా అభి వృద్ధి చేస్తాననినూతన ఆలయ అధ్యక్షుడు జట్టి బోయిన సింగరయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టం మందిరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యాదవ సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి పట్టణంలోని యాదవుల సహకారముతో అత్యంత వైభవంగా గుడి నిర్మాణాన్ని చేపట్టి మధ్య నియోజకవర్గంలోని కృష్ణ మందిరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం అధ్యక్షులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మందిరానికి నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని సింగరయ్య యాదవ్ తెలిపారు. కొన్ని అని వార్య కారణాల వల్ల దేవాలయం అభివృద్ధి జరగలేదని పట్టణంలోని యాదవ సహోదరుల సహకారముతో త్వరగా దేవాలయం పూర్తి చేసిన అనంతరం శ్రీకృష్ణుని దేవతామూర్తులశిల ప్రతిష్టను వైభవంగా నిర్వహిస్తాననిఆయన తెలిపారు. శ్రీకృష్ణ మందిరం నిర్మాణాకార్య క్రమానికి ప్రతి ఒక్క యాదవ సోదరులు సహకరించాలని ఆయన తెలిపారు.

## రామాలయాన్ని దర్శించుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో పులివెందుల పురోహితులు బ్రహ్మశ్రీ పంచాంగం రామ్ కుమార్ శర్మ వారి ఆధ్వర్యంలో 11 మంది వేద పండితులచే శ్రీ శ్రీ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు మూడు రోజులపాటు ఘనంగానిర్వహిస్తున్నారు. తొలి రోజు సోమవారం ఉదయం ఎంపీ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనగా గ్రామస్తులు మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే పేద పండితులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. యాగశాలలో ప్రవేశించే పుణ్య దంపతులను ఆయన ఆశీర్వదించారు. అదేవిధంగా బుధవారం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీతారాముల విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొంటారని అందుకు సంబంధించి రూట్ మ్యాప్ ను ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ఈ విషయమై ఎస్ఐ మధుసూదన్ రావు తో ఆయన చర్చించారు. గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అలాగే మూడు రోజులపాటు ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మంగళవారం రాత్రి డ్రామా తాళాల భజన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బుధవారం శ్రీ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని గ్రామ ప్రజలు అన్నారు. అలాగే ఉదయం 9 గంటల నుండి బండలాగు ఎద్దుల పందాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి 70 వేల రూపాయలు, రెండవ బహుమతి 50 వేల రూపాయలు, మూడవ బహుమతి30 వేల రూపాయలు, నాలుగవ బహుమతి 20వేల రూపాయలు, ఐదవ బహుమతి పదివేల రూపాయలు నిర్వహించామని గ్రామస్తులు తెలిపారు. అలాగే సాయంత్రం తాతి రెడ్డిపల్లి గ్రామంలో 4-00 గంటల నుండి గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అలాగే మహిళలచే కోలాట కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే రాత్రి 9 గంటల నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన డ్రామా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకు ఘన నివాళులు



వేంపల్లి,మేజర్‌న్యూస్:భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఆర్థిక మంత్రికుడు మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసీ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించారని తులసి రెడ్డి కొనియాడారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 6 సంవత్సరాలు పార్టీ అభివృది కి కృషి చేశారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా భూ సంస్కరణలు అమలు చేశారన్నారు.

## బాలల భవిషత్ కోసం కృషి చేస్తున్న డెవలప్‌మెంట్ అర్గనైజర్లకు దుస్తులు పంపిణీ..!




బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజలు ను చైతన్య వంతం చేయడం వారిని నిరక్షరాస్యత నుండి అక్షరాష్యులను గా చేసందుకు బాలబాట డైరెక్టర్ డాక్టర్ రంజన్ బాబు సహకారం తో పేద విద్యార్థులకు ఉచితంగా బాల బాట ద్వారా విద్యా బుద్దులు నేర్పి వారిని సామాజిక, ఆర్థిక అసమానతల నుండి విముక్తి కలిగించడానికి బాల బాట ద్వార చేస్తున్న సేవలు మా ప్రాంతం లో చాలా ఉప యోగ పడుతున్నాయని బద్వేలుమండలం లోని తిరువెంగళా పురం గ్రామ పంచాయితీ సర్పంచ్ కేశవయ్యపేర్కొన్నారు. సోమవారం బాలాబట డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బాల బాట కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందనీ,డైరెక్టర్ రంజన్ బాబు క్రిస్మస్ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా లో పని చేస్తున్న డీ ఓ లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ రంజన్ బాబు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. రీజనల్ కో ఆర్డినేటర్ ఓసూరి రాజు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్ పరిధిలోని మండలాల పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు బాల బాట కార్యక్రమం ఎంతో ఉపయోగ కరంగా ఉందని,పలు మండలాల ప్రజలు అభిప్రాయ పడుతున్నారని వారన్నారు.

# జాతీయ రైతు దినోత్సవం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలోని ఎస్పీఎఫ్ కార్యాలయం నందు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు జాతీయ రైతు దినోత్సవం అని ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 వ తారీఖున నిర్వహిస్తారని వ్యవసాయం పెరిగిన సాయం మరవనివాడు పొలంలో నడుము వంచి దేశానికి వెన్నెముకగా నిలిచేవాడు రైతన్న అంతేగాక భారతదేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారు చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దయి కౌలుదారి చట్టం అమలులోకి వచ్చింది రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా ప్రవేశపెట్టబడింది రైతు గురించి వ్యవసాయం గురించి ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వం చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని రైతు దినోత్సవం గా ప్రకటించింది అలాగే చరణ్ సింగ్ మూడవ వర్ధంతి సందర్భంగా 1990మే 29వ తారీఖున భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిల్లును కూడా ఏర్పాటు చేసింది అంతేగాక రైతు దినోత్సవ సందర్భంగా వ్యవసాయ రంగంపై చర్చలు సదస్సులు క్విజ్ పోటీలు శిక్షణ శిబిరాలు ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని తెలియ చేశారు అంతేగాక వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉంది అగ్రికల్చర్ అనే పదంలోనే కల్చర్ ఉంది అన్నదాత సుఖీభవ అని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

## నూతన వంగడాలను అభివృద్ధి చేయాలి

### ఎన్జీరంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి : శారద

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్, నూతన వంగడాలను సృష్టించాలన్నారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి, సోమవారం నాడు ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని సందర్శించారు.సందర్శనలో భాగంగా సస్యప్రజనము, సేద్య విభాగం,మృత్తిక శాస్త్రం, కీటక విభాగం మరియు తెగుళ్ల శాస్త్రం విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిశోధన స్థానం యొక్క ప్రగతికి తగిన సలహాలు సూచనలు అందజేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు యూటీఆర్ – 181 వరి వంగడాన్ని అందజేయాలని తెలిపారు,నువ్వులలో కొత్త వంగడాల రూపకల్పనలో పురోగతిని పర్యవేక్షించారు. ఆముదపు పంటను కడప జిల్లాలో ప్రత్యామ్నాయ పంటగా సాగు చేయటానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తెలిపారు. వరిలో ఉల్లికోడును తట్టుకొనే కొత్త వంగడాల రూపకల్పనకై పరిశోధనలు చేయాలని సూచించారు.మినుములో సీతాఫలం ఆకు తెగులును తట్టుకొనే రకాలను గుర్తించుటకై పరిశోధనలు చేయాలని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడున్న సౌకర్యాలు,అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులను వారి సలహాలను పాటించి ఉత్తమ శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.ఆమె వెంట తిరుపతి రార్స్ సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ వి. సుమతి, పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి, కేవీకే ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. వీరయ్య, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య శాస్త్రవేత్తలు సునీల్ కుమార్, శ్రీవల్లి, మాధురి, భాగవత ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును నమోదు చేసుకోవాలి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసిల్దార్ నజీర్ ఆహ్మద్ విద్యార్థులకు సూచించారు సోమవారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో స్విప్ కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ నజీర్ అహ్మద్ విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందని కావున 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ శేష మహేశ్వరమ్మ, ఆర్ ఐ షేక్షావల్లి, అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించాలి

### హ్యూమన్ రైట్ సభ్యులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ప్రధాన రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు వెంటనే తొలగించాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు. పట్టణం నందు ప్రతి నిత్యం ట్రాఫిక్ తో పెద్ద పెద్ద వాహనాలు, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మెయిన్ రోడ్డులో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను అధికారులు పరిశీలించి తొలగించాలన్నారు. పోరుమామిళ్లలో నాలుగు రోడ్ల విస్తరణ పనులలో భాగంగా పూర్తిస్థాయిలో పనులు కాకపోవడం వలన పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందన్నారు. ప్రతినిత్యం ఈ రోడ్డు మార్గం వందలాది వాహనాలు తిరుగుతూ ఉండటం వలన ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అధికారులు వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ మరియు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, హ్యూమన్ రైస్ పబ్లిసిటీ ఆఫీసర్ ఫణి రావు, మరియు సభ్యులు జి శ్రీనివాసులు రెడ్డి, గంప శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే వాహనదారులుచర్యలు తప్పవు..!

### అర్బన్ సిఐ రాజగోపాల్ ..



బద్వేల్ మేజర్ న్యూస్ వాహనాలు తనిఖీలో భాగంగా సోమవారం నాలుగు రోడ్ల కూడలి నందు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అర్బన్ సీఐ రాజగోపాల్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు పలుసూచనలు ఇస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన పత్రాలు లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటించి ట్రాఫిక్ అంతరాయం కలవకుండా వాహనదారులు సహకరించాలని బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్ తెలిపారు, సోమవారం సాయంత్రం పలు ప్రధాన రహదారులలో వాహనాలు ను తనిఖీలు చేపట్టారు .సిఐ రాజగోపాల్ సూచనలు ఇస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరుకునేలా ఉండాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపడం అదేవిధంగా ఫోను మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చట్టరీత్య నేరమన్నారు . అలాగే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు, రోడ్లపై ఆటోలు ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడితే జరిమానా తప్పదన్నారు, వాహనాలకు సంబంధించిన రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్, పొలిషన్ మరియు పలు పత్రాలు సక్రమంగా ఉండేలా వాహనాలు దారులు సరిచూసుకో వాలన్నారు, అనంతరం వాహనదారులకు పలు రకాలు సలహాలు సూచనలు ఇచ్చారు ఈ వాహనాల తనిఖీలలో భాగంగా ఏఎస్ఐ నాయక్ కానిస్టేబుల్ గోపాలకృష్ణ హెూంగార్డు సుధాకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనది

### జర్నలిస్టులకు క్రీడలు అవసరం యం.పి అవినాష్ రెడ్డి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: నిత్యం సంఘర్షణ తో కూడిన వృత్తిలో ఉన్న జర్నలిస్ట్ లకు మానసిక ప్రశాంతత కోసం క్రీడలు అన్ని విధా లుగా ఉపయోగపడతాయని, జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని పార్లమెం ట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల పట్టణం లోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో జరిగిన జేశాప్ కడప జిల్లా మహాసభకు ముఖ్య అథిదిగా హాజరయ్యారు. భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి అధ్యక్షత జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరిగే జర్నలిస్ట్ క్రీడా కార్యక్రమాలకు తాను, వైసిపి పార్టీ నాయకత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిం చడానికి ముందుంటామని ఆయన అన్నారు. యూనియన్‌లకు అతీతంగా జేశాప్ క్రీడా జర్నలిస్టులకు వేదికగా ఉండటం అభినందనీయమన్నారు. అనం తరం శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లు నిర్వహించిన సందర్భంలో వైయస్ అవినాష్ రెడ్డి పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ చిన్నప్ప , హాల్ గంగాధర్ రెడ్డి , కౌన్సిలర్ కిషోర్ తో పాటు జేశాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

### జేశాప్ నూతన కమిటి ఎన్నిక

జేశాప్ కడప జిల్లా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా అనంతపురం జిల్లా వెంకటరెడ్డి వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శి విజయ్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదును ప్రారంబించారు.

# సదరం శిబిరానికి 20 మంది హాజరు

### ప్రభుత్వ వైద్య అధికారి తాజుద్దీన్



కమలాపురం, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని సి హెచ్ సీలో జరిగిన సదరం శిబిరానికి 20 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు సదరం స్లాట్ బుక్ చేసుకున్న వివిధ అంగ వైకల్యం కలిగిన వారు సోమవారం స్థానిక సి హెచ్ సి లో జరిగిన సదరం శిబిరానికి హాజరయ్యారు. శిబిరానికి కడప రిమ్స్ నుంచి హాజరైన ఆ వైద్య నిపుణులు రామ్మోహన్ ద్వారా అభ్యర్థుల దరఖాస్తుదారులను పరీక్షించారు. అలాగే వారి వద్ద ఉన్న సర్టిఫికెట్లను పరిశీలించారు. కాగా సి హెచ్ సి వైద్య అధికారి తాజుద్దీన్ మాట్లాడుతూ వివిధ సమస్యలు ఉన్నవారు సదరం స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. వారికి కేటాయించిన తేదీలలో శిబిరానికి హాజరై సర్టిఫికెట్లు పొందవచ్చు అన్నారు. కమలాపురం సిహెచ్ సి ప్రతి సోమవారం సదరం శిబిరం నిర్వహిస్తామన్నారు. అయితే స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన వివరించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శిల్పారామంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామ పరిపాలనాధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి చిన్నరులచే చిట్టి డ్యాన్స్ మాష్టర్ అధ్వర్యంలో శాస్త్రీయ, జానపద మరియు ఆధునిక మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు. అలాగే వైయస్ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రామంజి జ్యువెలర్స్, పిఎస్‌వి జ్యువెలర్స్, డికె సావర్కర్ ట్రావెల్స్ వారి సౌజన్యంతో శ్రీ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జానపద,వెస్ట్రన్ నృత్య ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పులివెందుల పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు.

# స్వర్ణకార సంఘం జాతీయ అధ్యక్షులుగా యస్పాల్ సింగ్ చౌహాన్ ఎన్నిక

## - భాస్కరాచారిచే నూతన జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శికి ఘనంగా సన్మానం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ అధ్యక్షులుగా యస్పాల్ సింగ్ చౌహాన్ ఎన్నికయ్యారు. ఆది, సోమవారాలో పంజాబ్ రాష్ట్రం అమృతసర్ నందు అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.ఇందులో నూతన జాతీయ అధ్యక్షులుగా యస్పాల్ సింగ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శిగా రవివర్మలు ఎన్నికయ్యారు.అనంతరం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు అభినందనలు తెలిపి సన్మానించారు.అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి జాతీయ స్వర్ణకార సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి నూతన జాతీయ అధ్యక్ష కార్యదర్శులకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించడంతోపాటు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి ఎన్నికలలో తెలుగు రాష్ట్రాల తరపున ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కర్రి వేణుమాధవ్, తెలంగాణ రాష్ట్రం తరపున శాసన మండలి ప్రతిపక్ష పార్టీ నాయకులు మధుసూదనాచారిలతో కలసి అప్పినపల్లి భాస్కరాచారి పని చేయడం జరిగింది.దీనిపై ఫలితాలు వెలువడిన అనంతరం కొత్తగా ఎన్నికైన జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రి వేణు మాధవ్, మధుసూదనచారి, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలను శాలువా, జ్ఞాపికలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.అంతేకాకుండా జాతీయ స్థాయిలో స్వర్ణకారు వృత్తిదారుల సంక్షేమం,శ్రేయస్సు,ఆరోగ్యం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొనడం జరిగింది.అనంతరం డాక్టర్ అప్పనపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ జాతీయస్థాయిలో స్వర్ణకార వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారు నేడు దుర్భర పరిస్థితిలను ఎదుర్కొనాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆభరణాల తయారీలో కాడ్మియం వినియోగంతో తీవ్రమైన



అనారోగ్య సమస్యలతో చాలామంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలోనే దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి స్వర్ణకార వృత్తిదారులకు అండగా నిలబడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని సంరక్షించే చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు.అలాగే జాతీయస్థాయిలో ఎంపికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలుపుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న భరత్‌ను పరామర్శించిన మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు నందు నివాసం ఉంటున్న భరత్ కొద్ది రోజుల క్రితం ఆపరేషన్ జరిగి అనా రోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి భరత్ ను పరామర్శించారు. భరత్ మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆయనకు సూచించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

రాయచోటిటౌన్, మేజర్‌న్యూస్ : జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులకు, మండల విద్యాశాఖ అధికారులకు, అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయు లకు తెలియజేయడమేమనగా అన్నమయ్య జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు డిసెంబర్ 24న మంగళవారం ఐచ్చిక సెలవుగా జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ప్రకటించడమైనది

## నూతన బోరును ప్రారంభించిన మంత్రి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి సోమవారం చిన్నమండెం మండలం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కరిం చేందుకు నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఇందులో భాగంగా చిన్నమండెం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నూతన బోరు వేసి విద్యార్థులకు నేటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి అక్కడి వసతులు గురించి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ కావాలని ఉపాధ్యాయులు కోరగా మంత్రి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## స్పందన అర్జీలను పరిష్కరించండి

### తహసిల్దార్ అమర్నాథ్

నందలూరు మేజర్ న్యూస్: మండలలో గల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు పోవాలనీ తాహసిల్దార్ అమర్నాథ్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం వచ్చే స్పందన చార్జీలను వీలైనంత త్వరగా సంబంధిత శాఖ పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. అందులో భాగంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వచ్చినటు వంటి అర్జీలపై రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ రెవెన్యూ సమస్యలు ఎక్కడ తలెత్తకుండా సామరస్యంగా వారికి పరిష్కార మార్గం చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ జయ భారతి, మండల సర్వేయర్ ప్రభాకర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, విఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.


## ఉర్దూ పాఠశాలపై ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలి

### మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్ న్యూస్ : చిన్నమండెం మండలంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల పైన ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలపైన కరెంటు తీగలు వెళ్తున్నాయని ఈ కరెంటు తీగల వల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. దీంతో మంత్రి వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి కరెంటు తీగలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు.

## విందు భోజనంలో పాల్గొన్న మంత్రి



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణంలోని లక్ష్మీపురంలో తమ వీరాభిమానిలు ఏర్పాటు చేసిన విందు భోజన కార్యక్రమంలో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా లక్ష్మీపురం గ్రామ ప్రజలు మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ పరిష్క రిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీపురంలోని పలువురు టిడిపి నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని కలవడం జరిగింది. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## అరటిపంట నష్టం చెక్కులు పంపిణీ: ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజక వర్గంలోని ఓబుల వారిపల్లి మండలం ఎర్రగుంట కోట ప్రాంతానికి చెందిన నక్కన సుబ్బరత్నమ్మకు చెందిన నాలుగు ఎకరాలలో అరటి పంట నష్టపోయిన విషయం తెలిసిందే. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కొండేటి చలపతి అనే వ్యక్తికి చెందిన అరటిపంటను కూడా గత ఆరు నెలల క్రితం అరటి పంటను ఏనుగులు ధ్వంసం చేసిన సందర్భంలో అటవీ శాఖ అధికారి పిఏ శ్యాం సుందర్లకు నివేదికలు పంపించి చెక్కులను మంజూరు చేశారు. ఇందులో నక్కన సుబ్బరత్నమ్మకు 42, వేల చెక్కును, కొండేటి చలపతికి 10 వేల చెక్కును కోడూరు పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో అందజేసినట్లు ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్ తెలిపారు. అనంతరం నష్టపోయిన రైతులకు చెక్కులు అందించిన నేపథ్యంలో అటవీశాఖ అధికారి శ్యాంసుందర్‌ను వైకోట ప్రజలు అభినందించారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు



మదనపల్లె రూరల్ ,మేజర్ న్యూస్ : క్యాన్సర్ వ్యాధి బారిన పడి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని ఆర్థిక సాయం అందించి ఆ మహమ్మారి నుండి కాపాడాలని ఓ బాధితురాలు దాతలను అర్తిస్తోంది. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు తన గోడును వెల్లబోసుకుంది. బాధితురాలు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం దిగువ కమ్మపల్లెకు చెందిన భార్గవి అనే నేను ఇళ్లలో పాచి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, నా భర్త రవీందర్ నాయక్ హోటల్ నందు పనిచేసేవాడని,మాకు పది నెలల చిన్నారి విభావరి ఉందన్నారు. ఇళ్లల్లో, హోటల్‌లో పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చే క్రమంలో నవంబర్‌లో పనులు చేస్తూ కిందపడ్డాను. ఆ సమయం లో మోకాలి వద్ద గాయం కావడంతో చికిత్స చేయించుకున్నాను.క్రమేనా అది క్యాన్సరుగా మారడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయామన్నారు.పని చేస్తే కానీ పూట గడవని పరిస్థితి మాది.తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి సుమారు రూ.లక్ష వరకు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్నప్పటికి జబ్బు నయం కాలేదన్నారు. సర్జరీ చేయాలని రూ.10 లక్షలు వరకు ఖర్చవుతుంన్నారు. ఆర్థిక సాయం చేసి ప్రాణభిక్ష పెట్టండి అంటూ బాధితురాలు వేడుకుంటోంది. దయార్థ హృదయులు స్పందించాల్సి ఉంది.9133904329 నెంబర్ ద్వారా బాధితురాలిని ఆదుకోవచ్చు.

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

## అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన కలెక్టర్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ను ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

పీలేరు మండలానికి చెందిన అంకమ్మ సావిత్రిలు ప్రజలు వినియోగించే సీసీ రోడ్డును పగలగొట్టి స్థలాన్ని ఆక్రమించు కున్నారని తమకు న్యాయం చేయాలని కలెక్టర్కు అర్జీ సమర్పించారు. సుండుపల్లి మండలానికి చెందిన మౌలాని తనకు ఇంటి పన్ను మంజూరు చేయలేదని, సంబంధిత గ్రామపంచాయతీ అధికారి సమస్య పరిష్కారం కాలేదని తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కి అర్జీ సమర్పించారు. రాయచోటి మండలానికి చెందిన ఇర్షాద్, తనకు జీవనోపాధి లేదని, రాయచోటిలోని ఉర్దూ పాఠశాలలో అటెండర్ గా ఉద్యోగం ఇప్పించగలరని కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్ డి సి రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన శివరాం ప్రతాప్



మదనపల్లె, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి,మదనపల్లి నియోజక వర్గం పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా వారు ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శివరాం ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ఎస్పీ విద్యాసాగర్నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నా రన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు,ఇతర నేరాలపై ప్రజలను అప్రమత్తత చేస్తూ అవగాహన కల్పిస్తున్నారన్నారు. మదనపల్లె నియోజక వర్గంలో నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు ఎస్పీ పరవేక్షించడం అభినందనీయ మన్నారు. విద్యాసాగర్ నాయుడు ఎంతో సమర్థవంతమైన అధికారి అని,విధి నిర్వహణలో తనది ప్రత్యేక శైలి అని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నతమైన బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# కిశోర వికాసం బాలిక భవిష్యత్తుకు పునాది




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం సిడిపిఓ నిర్మలా జ్యోతి అధ్యక్షతన ఎంపీడీవో ఆఫీస్ సభ భవనంలో కిషోర్ బాలికల సంరక్షణ చర్యలపై వారి తల్లిదండ్రులకు కల్పించవలసిన అవగాహన శిక్షణా కార్యక్రమం జరిగింది ఈ సదస్సులో సిడిపిఓ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలకు వారి శరీరంలో వచ్చే మార్పులకు పైన ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఆ టైములో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వారికి కలిగే ఇబ్బందులపై ఆమె మాట్లాడారు సరైన పౌష్టికాహారం కచ్చితంగా వారికి అందించాలి ఎలాంటి పరిస్థితుల్లో ఆ వయసులో వివాహాలు చేయకూడదు అలా చేయడం వల్ల వారి జీవన విధానంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని కచ్చితంగా వారు తీసుకోవలసిన పౌష్టికాహారం సమృద్ధిగా ఉండాలి వివాహాలు చేయడం వలన వారికి అవసరమైనఆహారం లభ్యం కాక తిరిగి వారికి పుట్టబోయే పిల్లలకు కూడా సరైన పౌష్టికాహారం లభ్యం కాక ఆరోగ్యపరంగా అనేక సమస్యలతో పాటురక్తహీనత మొదలైనటువంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది కిశోర బాలికలకు బంగారు భవిష్యత్తు పునాదికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు బాల్య వివాహాలు జరిగిన సరైన పౌష్టికాకరం లేకపోయినా చాలాప్రమాదం ఉందని కచ్చితంగా తల్లిదండ్రులు ఆ వయసులో జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కోదండ నాయుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ కిషోర్ బాలికలకు అవసరమైన జ్ఞానాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ ఏపీఎం చంద్రకళఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుంధర అమ్మ సురేఖ వాణి విజయ్ కుమారి హెల్త్ సూపర్వైజర్ఇస్మాయిల్ భాష అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

# విజ్ డమ్ విద్యాసంస్థలో ముందస్తు క్రిస్మస్ పండుగ పర్వదిన వేడుకలు









రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు స్థానిక విజ్ డమ్ విద్యాసంస్థల నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు కొత్త బజార్ విజ్ డమ్ హై స్కూల్ నందు జరిగిన కార్యక్రమానికి రైల్వే కోడూరు ఎస్ఐ నవీన్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ పండుగ విశిష్టత ఏసుక్రీస్తు బోధనలను పిల్లలకు వివరించారు. అలాగే గాంధీనగర్ నందలి విజ్ డమ్ సీబీఎస్సీ స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమానికి రైల్వేకోడూర్ సి.ఐ హేమంత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందస్తు క్రిస్మస్ వేడుకల నందు పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలకు విజ్ డమ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి ప్రదీప్ పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ పండుగ విశిష్టత ప్రాముఖ్యాన్ని పిల్లలకు వివరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు పాఠశాలల అడ్మిన్ డైరెక్టర్ టి.మదన్మోహన్ , ప్రిన్సిపాల్ టి.ప్రియాంక ,అకడమిక్ ఇంచార్జ్ పి ముఖేష్ ,పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్కు వినతి పత్రాన్ని అందించిన ఎమ్మెల్సీ



పులివెందుల, మేజర్న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయవలెనని కోరుతూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ కు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారితో వివరిస్తూ పులివెందుల మునిసిపాలిటీలో అనేక ప్రాంతాలలో సరియైన డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, త్రాగునీటి సరఫరా సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2019 - 24 మధ్య కాలంలో ఆ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నా సరియైన అభివృద్ధికి నోచుకోలేదు. నిధులు మంజూరు చేసినా పనులు చేయడంలో యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. అనేక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి, కొన్ని ప్రారంభం కూడా కాలేదని మనవి చేయడమే మనగా పులివెందుల మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి అత్యవసరంగా ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయవలెనని కోరుచున్నామని తెలియజేశారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి సిఫారసు చేసి తొందర్లోనే మున్సిపాలిటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు

# విద్యుత్ షాక్తో రైతు మృతి

## టి. వెలమవారిపల్లెలో నెలకున్న విషాదం



వేంపల్లె, మేజర్న్యూస్: మండలంలోని టి. వెలమవారిపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై రుద్ర శివానందరెడ్డి (40) అనే రైతు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే మండల లోని టి. వెలమవారిపల్లె గ్రామానికి చెందిన రుద్ర శివానందరెడ్డి అనే రైతుకు 12 ఎకరాలు వ్యవసాయ భూమి ఉంది. దీంతో అరటి, నిమ్మను రుద్ర శివానందరెడ్డి సాగు చేయడం జరిగింది. అరటి పంటకు మందు కొట్టేందుకు నీరు అవసరం కాగా సోమవారం తెల్లవారుజామున రంగారెడ్డి అనే వ్యక్తి తో కలిసి రుద్ర శివానందరెడ్డి అరటి తోట వద్దకు వెళ్లి వ్యవసాయ బోరు కు చెందిన మోటర్ ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు రుద్ర శివానందరెడ్డికి తెగిన వైర్లు చేతికి తగిలి విద్యుత్ షాక్ కొట్టింది. దీంతో కింద పడిపోవడంతో అతని కాపాడు పోయిన రంగారెడ్డికి కూడ విద్యుత్ షాక్ కొట్టడంతో పెద్దగా కేకలు వేసినట్లు తెలిపారు. దీంతో పక్క పోలంలో ఉన్న వెంకట్రామిరెడ్డి అనే రైతు కేకలు విని సంఘటన ప్రాంతానికి వచ్చి విద్యుత్ షాక్ గురైన విషయాన్ని తెలుసుకుని విద్యుత్ సిబ్బంది సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరాను నిలిపి వేసినట్లు తెలిపారు. తర్వాత చూడగా అప్పటికే రైతు రుద్ర శివానందరెడ్డి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య రమాదేవి తో పాటు తిరుపతి రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రెడ్డి నవిన్ రెడ్డి అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. రైతు మృతి చెందడంతో టి. వెలమవారిపల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రైతు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతున్ని కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామ రెవిన్యూ అధికారులు సచివాలయాలలోనే ఉండాలి

## తాసిల్దార్ క్రాంతి కుమార్



కేవి పల్లి మేజర్ న్యూస్ కెవిపల్లి మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు సహాయకులు ఒక సోమవారం తప్ప మిగిలిన పని దినాలలో వారి వారి సచివాలయాలలో ఉంటూ ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారందరికీ తగిన సహాయం చేయాలని తాసిల్దార్ క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయావరణంలో విఆర్వోల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తో పాటు విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లు రెవెన్యూ సదస్సులలో జరిగిన కార్యక్రమాలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి నివేదికను నాకు పంపాలని ఇంకా ఈ మండలంలో ఐదు గ్రామాలు రెవెన్యూ సదస్సులు జరగాల్సి ఉందని వాటిపై కూడా శ్రద్ధ చూపాలని , రేషన్ డీలర్లు సక్రమంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నారా లేదా అనే బాధ్యత కూడా మీపై ఉందని ఎఫ్ లైన పిటీషన్లు పాసుపుస్తకాల రైతులు వస్తుంటారని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డులు ఇంటి పట్టాలు పెన్షన్లు మంజూరు చేయుట కు దరఖాస్తు లు ఇంకా రాలేదని ఎవరైనా ఈ విషయంపై వివరణ కోరితే ప్రభుత్వం నుండి దరఖాస్తు నమూనా ఇంకా తమ దృష్టికి రాలేదని అర్జీదారు లకు తెలపాలని ఎమ్మార్వో క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ వెంకటరమణ, వీఆర్వోలు నవీన్, ఎర్రయ్య కవిత, మండల సర్వేయర్లు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



కేవిపల్లి మేజర్ న్యూస్ కె.వి పల్లి మండలంలోని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు అందరూ ఒక సోమవారం తప్ప మిగిలిన పని దినాలలో విధిగా వారి వారి కార్యాలయాల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలపై దర ఖాస్తు తీసుకుని వచ్చే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి విచారించి వీలైనంత వరకు మీ పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని. ఎంపీడీవో పరిధిలో ఉన్న దరఖాస్తులన్నీ తీసుకుని వచ్చి తమకు ఇవ్వాలని కేవీ పల్లి మండల అభివృద్ధి అధికారి సుధాకర్ తెలిపారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్య దర్శుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలలో కార్య దర్శుల పాత్ర ఎక్కువగా ఉందని రోడ్లు లైట్లు మురికినీటి కాలువలు, త్రాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని. ప్రతి కార్యదర్శి అజెండా మేరకు సమావేశాలు సర్పంచ్ ఆధ్వర్యంలో నేర్పించాలని ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేసిందని నిధులు కొరత లేదని గ్రామస్తులు ఈ సమస్యలపై ఇచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిష్కరించాలని మండల హౌసింగ్ అధికారి కూడా తన పరిధిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలు, సమస్యలు పరిష్కరించాలని ఆరో ప్లాంట్ల నీటి సరఫరాపై కార్యదర్శులు నిగా పెట్టాలని సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓరెడ్డి భాష, ఏపీవో నాగరాజు, హౌసింగ్ ఏఈ హరిబాబు అన్ని సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు

# విద్యార్థులకు బహుమతులు అందజేత




పుల్లంపేట, మేజర్న్యూస్ ఆదివారం గణిత శాస్త్రం రోజు సందర్భంగా పుల్లంపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలో అక్కడి పాత విద్యార్థులు అయ్యూరి మల్లికార్జున దార వినోద్ కుమార్ గణిత శాస్త్రం రోజు నిజరుపడం జరిగింది .ఆ రోజు అక్కడ విద్యార్థులను ప్రోత్సహించి డ్రాయింగ్ మరియు ఎస్సే రైటింగ్ కంపిటేషన్ పెట్టడం జరిగింది మరియు అందులో విన్ అయిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ఇలాంటివి మరెన్నో చేయాలి మీ టాలెంట్ నీ ప్రతి ఒక్క దాంట్లో ప్రదర్శించాలి అని వాళ్ళనీ ఎంకరేజ్ చేశారు. అలాగే అలాంటివి ఇంకెన్నో అందుచేస్తం అని మల్లికార్జున మాటల్లో చెప్పారు. ఇందులో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి, పిజిటి మాట్స్ లెక్చరర్ హరిప్రసాద్, టీజీటీ లెక్చరర్స్ సుధాకర్, రాధ రాణి, ఆర్గనైజర్లు అయ్యూరి మల్లికార్జున , దార వినోద్ కుమార్ , దిలీప్ మరియు పృధ్వీ పాల్గొన్నారు

# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ఆహ్వానం అందుకున్న గంగనపల్లి వెంకటరమణ



రాజంపేట, మేజర్న్యూస్ అమ్మ భాషను కాపాడుకుందాం... ఆత్మాభిమానం పెంచుకుందాం... అనే నినాదంతో ఈనెల 28, 29 తేదీలలో విజయ వాడలో జరిగే 6వ తెలుగు ప్రపంచ రచయితల మహాసభలకు రాజంపేట పట్టణానికి చెందిన తెలుగు పండితులు, కవి, రచయిత, తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ ఆహ్వానం అందుకున్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కేబీఎన్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సభలకు గంగనపల్లి వెంకట రమణ ప్రతినిధిగా హాజరవుతున్నారు. ఈ మేరకు ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి. పూర్ణచందుల నుండి తనకు ఆహ్వానం అందిందని గంగనపల్లి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రచయితల మహాసభలలో ప్రతినిధిగా గంగనపల్లి వెంకటరమణ ఆహ్వానం అందుకోవడం పట్ల తెలుగు భాషా సంరక్షణ సమితి రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్యనాయుడు, ఉపాధ్యక్షులు బివి నారాయణ రాజు, భాషాభిమానులు భాషోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆదిత్య కళాశాలలో ఐబీఎం నైపుణ్య శిక్షణ కార్యక్రమం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో ఈసీఈ, సీఎస్ఈ, సీఎస్ఈ–ఏఐ మరియు ఏఐ అండ్ డీఎస్ బ్రాంచ్‌ల రెండవ సంవత్సరం విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌పై ఒక వారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కంప్యూటర్ సైన్స్‌లో అభివృద్ధి చెందుతున్న రంగాలపై జ్ఞానాన్ని పొందేందుకు దాదాపు 350 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈరోజు ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్‌లో అభివృద్ధి చెందుతున్న రంగాల్లో జ్ఞాన సముపార్జన ప్రాముఖ్యతపై కొన్ని అంశాలను వివరించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు విద్యార్థులను ఉద్దేశించి ఐబిఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ఓడీ–సీఎస్ఈ డాక్టర్ కె.లక్ష్మయ్య,హెచ్ఓడీ–సీఎస్ఈ–ఏఐ డాక్టర్ ఎం.రోషిణి,డీన్‌లు,వివిధ విభాగాల హెచ్ఓడీలు,అధ్యాపకులుపాల్గొన్నారు.

# 25న జూడో జిల్లా స్థాయి పోటీలు

రాజంపేట, మేజర్న్యూస్ ఈనెల 25వ తేదీన రాజంపేట శ్రీ సాయి విద్యాలయ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ ఆదేశాలను సారంగా అన్నమయ్య జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు అన్నమయ్య జిల్లా జూడో కార్యదర్శి సి వెంకటేష్ తెలిపారు. సబ్ జూనియర్– బాల బాలికలు క్యాడేట్ – బాల బాలికలు సీనియర్– స్త్రీ పురుషులు వివిధ కేటగిరీలలో ఎంపిక పోటీలు నిర్వహించబడును జిల్లాస్థాయిలో ఎంపికైన వారు ఈ నెల 27 28 29 తేదీలలో గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ లో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు సెలక్షన్‌కి వచ్చే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు,ఎంట్రీ ఫీజు తీసుకొని రావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9848267126.

# రెడ్డి నాయక్‌ను పరామర్శించిన మంత్రి మండిపల్లి

## ఎంఎన్ఆర్ఎం ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం



రామాపురం మేజర్ న్యూస్: రామాపురం మండలం, కురవపల్లికి చెందిన రెడ్డి నాయక్‌కు ప్రమాదం జరిగి బెడ్ రెస్ట్ తీసుకుంటున్న సందర్భంగా సోమవారం మంత్రిమండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎంఎన్ఆర్ఎం ట్రస్ట్ ద్వారా రెడ్డి నాయక్ కు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో రెడ్డి నాయక్ కుటుంబ సభ్యులు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానవీయ విలువలపై అవగాహన కలిగి ఉండాలి




రామాపురం మేజర్న్యూస్: విద్యార్థులు వ్యక్తిత్వం విలువలు ఆత్మ విశ్వాసం జ్ఞాపక శక్తి పెరుగుదల జీవితంలో పెంపొందించుకోవాలని ప్రముఖ రచయిత్రి విరసం సభ్యురాలు శశికళ అన్నారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలలో ఎలాంటి భయ భ్రాంతులకు గురి కాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులు జీవితంలో పుస్తక పఠనంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పుస్తక పఠనం వలన కలిగే లాభాలు వాటి ఉపయోగాలు పై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి. ఉపాధ్యాయ బృందం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అశోక్ లేలాండ్ వాహనంలో అగ్నిప్రమాదం

## - మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆదివారం రాత్రి 1–05 గంటల సమ యంలో పట్టణంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, చిప్పిలి మదనపల్లి నందు అశోక్ లేలాండ్ దోస్త్ ఏపీ03 టీఈ–5267 వాహనం నందు హఠాత్తు గా అగ్ని ప్రమాదం సంభవించింది.వెంటనే స్థానికులు అగ్నిమాపక అధికారి జి.శివప్పకి సమాచారం అందించారు.దీంతో అగ్నిమాపక శాఖ అధికారి తమ సిబ్బంది ఆధ్వర్యంలో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అర్పివేయడం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారుగా 4.5 లక్షలు నష్టం వాటిల్లినట్టు మరియు 1.5 లక్షలు ఆస్తిని కాపాడినట్టు యజమాని బుడిమాని శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ జి.శివప్ప మాట్లాడుతూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వలన ఈ ప్రమాదం జరిగి ఉంటుందని అంచనా వేశామన్నారు.అక్కడ ఉన్న ప్రజలకు అగ్నిప్రమాదాలు మరియు వాటి నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు.సకాలంలో ప్రమాద స్థలానికి చేరుకోవడంతో నష్టాన్ని కొంతమేర తగ్గించడం జరిగిందన్నారు.అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సత్వరమే అగ్నిమాపక శాఖకు సమాచారం అందివ్వాలని సూచించారు.

# ఏపీఎస్ఆర్టీసీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నందు 8 నూతన ఆర్టిసి బస్సులను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీని బలో పేతం చేసి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందని రాబోయే కాలంలో ఏపీఎస్ ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజులలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీతో నడిచే బస్సులను రోడ్లపైకి తీసుకురావడం జరుగుతుందన్నారు.

# వై జి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం

కురబలకోట మేజర్ న్యూస్‌బీ కురబలకోట మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వై జి సురేంద్ర యాదవ్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం మీద తనకున్న అపూర్వ అభిమానాన్ని చాటి చెబుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదులో భాగంగా 100000 రూపాయలు( అక్షరాల ఒక లక్ష) డబ్బులు కట్టి శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకున్నారు శాశ్వత సభ్యత్వం చేసుకున్న వైజి సురేంద్ర యాదవ్ కు మంగళగిరి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుండి అభినందనలు తెలిపారు అలాగే తంబళ్లపల్లి ఆరు మండలాల నుండి కార్యకర్తలు నాయకులు ఫోన్ చేసి శుభాభినందనలు తెలిపారు.

సూర్య www.suryaa.com

24 - 12 - 2024 మంగళవారం

# ఘనంగా క్యాండిల్ లైట్ సర్వీస్




కలసపాడు, మేజర్‌న్యూస్ :కలసపాడు మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఎస్పీజి ఆలయంలో ఘనంగా క్యాండిల్ లైట్ సర్వీస్ జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక కలసపాడు వైఎస్సార్ సర్కిల్ నుండి సంఘస్తులు కొవ్వొత్తులతో, క్రిస్మస్ పాటలతో ర్యాలీగా చర్చి వచ్చినారు.రెవరెండ్.రాజేంద్ర బాబు మాట్లాడుతూ యేసుక్రీస్తు ఈ లోకాన్ని పాపం అనే చీకటి నుండి రక్షించి వెలుగులోనికి నడిపించేందుకు వచ్చాడని గుర్తుకు చేశారు.క్వయర్ బృందం క్రిస్మస్ గీతాలను ఆలపించింది. డీనరీ చైర్మన్ రెవరెండ్ ఆనంద్ బాబు, రెవరెండ్ ఆసీస్ గాబ్రియేల్ బాబు, కమిటీ సభ్యులు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్యాండిల్ లైట్ సర్వీస్




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలో సెయింట్.జాన్స్ ఎస్.పి.జి. దేవాలయంలో క్యాండిల్ లైట్ సర్వీస్ ఆరాధన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెవరెండ్.బండి సామ్యూల్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శప్రాయమని, క్రీస్తు చూపిన బాటలో అందరూ నడవాలని, అలాగే ఆయన స్తుతి ఆరాధించడమే క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు పుట్టుక నాటిక ప్రదర్శించడం జరిగింది.పోరుమామిళ్ల పాస్టరేట్ చైర్మన్ రెవరెండ్ పల్లవోలు, అనిల్ పాల్, చక్రవర్తి,గోర్ల లావణ్య, ఉపాధ్యాయురాలు కారు జయ కుమారి, సంఘపెద్దలు, సభ్యులు, స్త్రీల మైత్రి, యువజన సంఘం వారు పాల్గొన్నారు.

## కుందిలు చెర్లోపల్లిలో ముగిసిన భాగవత సప్తాహం



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పార్లపల్లి కోనమల్లేశ్వర స్వామి ఆలయం సమీపంలోని కుందిలి చెర్లోపల్లి గ్రామంలో శ్రీ రామాలయంలో సోమవారం భాగవత సప్తాహం ముగిసింది. ఏడు రోజుల పాటు వెలిదండ్ల శ్రీ హరి హర భాగవత భక్త సమాజ నిర్వహణలో ఏడు రోజులు పాటు విజయవంతంగా కొనసాగిందని వారు అన్నారు. గ్రామం పుర వీదుల్లో ను ఆలయం చుట్టూ ఓం నమో భగవతే వాసుదేవాయ మంత్రాన్ని ఆల్పిస్తూ జై శ్రీ కృష్ణ జై శ్రీ కృష్ణ అంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థులకు భాగ వత పండితులకు, గ్రామస్తులకు అధ్యక్షులు ములి నారాయణ రెడ్డికీ ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# తొడిమె నాగిరెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం

### నూతన భవన నిర్మాణానికి 5,116 విరాళం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఎన్ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమం , దీన బంధు ఆశ్రమంలలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కొరకు 5,116 రూపాయలు మొత్తాన్ని చంద్ర ఓబుల్ రెడ్డి, రఘునాథ రెడ్డి ల చేతులమీదుగా సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి ఆయన ఉపాధ్యాయ వృత్తి లో ఉంటూ ఆయన సేవలు విద్యార్థులకు గాని, సామాజిక హితమైన ఎంతగానో కృషి చేసిన కార్యక్రమాల సేవలను కొనియాడారు. తండ్రి బాటలోనే తనయుడు రాఘవేంద్ర రెడ్డి అమెరికా లో ఉంటూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. అలాగే సందర్భం ఏదైనా భవన నిర్మాణం కొరకు విరాళం అందజేయదలచుకున్న వారు 9966509364 కి సమాచారం అందించవచ్చు అని 20 వేల రూపాయలు ఆపై విరాళాలు అందించిన వారి పేర్లు శాశ్వత శిలా ఫలకాలపై ముద్రించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా విరాళం అందించిన ఎన్ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి కి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగభూషణ రెడ్డి, విశ్రాంత ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి,పుల్లయ్య, స్టూడియో రాము,తులసి రెడ్డి,శ్రీదేవి,వాణి సుబ్బారెడ్డి, భార్గవ రెడ్డి, పద్మనాభ రెడ్డి, ఆశ్రమాల నిర్వాహకులు రామ్ మోహన్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు గర్హనీయం...

### కేంద్ర మంత్రి వర్గం నుండి అమిత్ షా ను తొలగించాలి... డాక్టర్ తులసి రెడ్డి..



వేంపల్లి మేజర్ న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత మేధావి సంఘ సంస్కర్త పై కేంద్ర హోంశాఖ అమిత్ షా రాజ్య సభలో లో చేసిన వ్యాఖ్యలు గర్హనీయం అని రాజ్య సభ మాజీ సభ్యులు ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి అన్నారు.వేంపల్లి లో నిర్వహించిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని ,ప్రజాస్వామ్యం,లౌకికవాదం,సామ్యవధం, గణతంత్ర రాజ్యం అనే నాలుగు స్థంభాల మిద స్వేచ్ఛ,న్యాయం,సమానత్వం, సౌభ్రాంతత్వం అనే నాలుగు దులాల మిద భారత రాజ్యాంగ సౌధం నిర్మించబడినది అని వివరించారు.నరేంద్ర మోడీ పాలనలో సౌధం యొక్క స్థంబాలు,దూలాలు బీటలు వారుతున్నాయి అని దేశానికే ప్రమాధమన్నారు.అంబేద్కర్ ను తక్కువ చేసి అమిత్ షా మాట్లాడటం దురదృష్టకరం అన్నారు.అమిత్ షా ను మంత్రి వర్గం నుండి వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ సుబ్రమణ్యం ,రామకృష్ణ,బాబు,అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వేమారాజ,వేమయ్య,రమణ,బద్రి,వెంకటేష్,మాస్, వినయ్, రవి మధార్‌లు పాల్గొన్నారు..

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి జేసీ అదితిసింగ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయశాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.